తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం వారరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
18 నవంబర్2025
సంపుటి : 3
సంచిక : 90
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై
# రేవంత్ దిగ్భ్రాంతి

- వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న బస్సు
- సౌదీ అరేబియాలోని మదీనా దగ్గరలో ఘోర ప్రమాదం
- 9న హైదరాబాద్ నుంచి జెడ్డాకు ప్రయాణమైన 54 మంది యాత్రికులు
- మక్కాను దర్శించుకుని బస్సులో మదీనాకు వెళ్తుండగా విషాద ఘటన
- కాసేపట్లో గమ్యం చేరుకుంటారనే సమయంలో కబళించిన మృత్యువు
- విద్యానగర్‌లోని ఒకే కుటుంబానికి చెందిన 18 మంది దుర్మరణం
- ఘోర ప్రమాదం నుంచి గాయాలతో బయటపడ్డ యువకుడు షోయబ్
- ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్,
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం



హైదరాబాద్,**తరంగాలు**
సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు



ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను

మిగతా 2లో

## బీసీలకు పార్టీ పరంగా
# 42 శాతం సీట్లు

డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసే యోచన

సుప్రీం సూచనలు, హైకోర్టు తీర్పు, 3 వేల కోట్లు మురిగిపోయే ప్రమాదం.. వీటి వల్లే నిర్ణయం

- కోర్టుల నుంచి స్పష్టత వచ్చాకే ప్రాదేశిక ఎన్నికలు
- పాఠ్యపుస్తకాల్లో 'జయజయహే తెలంగాణ'
- అందెశ్రీ కుమారుడికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు
- గిగ్ వర్కర్ల సంక్షేమం, భద్రత బిల్లుకు ఆమోదం
- 8, 9న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'
- ఎస్సారెస్పీ ఫేజ్-2 కెనాల్‌కు దామోదర్‌రెడ్డి పేరు
- క్యాబినెట్ భేటీలో నిర్ణయాలు.. సుదీర్ఘంగా భేటీ
- ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్నా పోటీకి అర్హులే..
- గెజిట్ నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్, **తరంగాలు**
సుదీర్ఘకాలంగా సందిగ్ధంగా మారిన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం పూర్తి స్పష్టతనిచ్చింది. ఈ ఎన్నికల ప్రక్రియను త్వరగా చేపట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అయితే గతంలో నిర్ణయించినట్లు ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు కాకుండా.. గ్రామ పంచాయతీ ఎన్నికలను తొలుత నిర్వహించాలని తీర్మానించింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రూ.3 వేల కోట్ల వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. వచ్చే ఏడాది మార్చిలోపు ఈ నిధులు మురిగిపోయే పరిస్థితి నెలకొంది. అందుకే అప్పటిలోగానే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి, పాలక వర్గాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆ నిధులను రాబట్టాలని నిర్ణయించింది.

మిగతా 2లో

## సైబర్ నేరాలను అరికట్టేందుకు
# కఠిన చర్యలు

- సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులపై అప్రమత్తం
- డిజిటల్ అరెస్ట్‌లను నివారించేందుకు చైతన్యం
- ప్రజల్లోకి విస్తృతంగా సైబర్ సురక్ష స్లోగన్
- విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు



విశాఖపట్టణం**తరంగాలు**
కృత్రిమ మేధ (ఏఐ) మానవాళికి ముప్పు కాదని, అది మానవత్వాన్ని మరింతగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని తాను బలంగా నమ్ముతున్నానని ఆయన తెలిపారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో రెండో రోజు 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాలు' అనే అంశంపై జరిగిన చర్చలో లోకేశ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏఐని అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం , పునఃఊహించడం ( అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా 'నైపుణ్యం' అనే ప్లాట్‌ఫామ్‌ను కూడా రూపొందించాం"

## సౌదీ అరేబియాలో
# ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం




హైదరాబాద్,**తరంగాలు**
: సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.

వివరాలు 2లో



# హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి

గత ప్రభుత్వంపై మంత్రి సత్యకుమార్ విమర్శలు






## సౌదీ ప్రమాద ఘటనపై
# చంద్రబాబు దిగ్భ్రాంతి

సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్

# సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

- ఐబొమ్మ రవి అరెస్ట్‌తో అప్రమత్తం కావాలి
- పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ
- కమిషన్‌ను కలిసి అభినందించిన చిరంజీవి తదితరులు



హైదరాబాద్,**తరంగాలు**
సినీ ఇండస్ట్రీ మీద చాలామంది ఆధారపడి ఉన్నారని వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర

మిగతా 2లో

## తిరుమల పరకామణి కేసులో ఎవరినీ వదిలిపెట్టం

విచారణను అడ్డుకున్నారు. హత్యలు చేయడం సీబీఐ విచారణ కోరడం వైకాపాకు అలవాటే. సతీశ్ కుటుంబం హత్య అని చెబుతుంటే.. ఆత్మహత్య అని వైకాపా ప్రచారం చేస్తోందని పార్థసారథి మండిపడ్డారు. పరకామణి కేసు వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలి అని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇక, సాక్ష్యం చెప్పడానికి వస్తున్న మాజీ ఏవీఎస్ఓ సతీష్‌కుమార్ హత్యకు గురయ్యాడు.. గతంలో వివేకానందరెడ్డి హత్య కేసులో అసత్యాలు ప్రచారం చేసినట్లే.. సతీష్ హత్య కేసులోనూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సతీష్‌కుమార్‌ది ఆత్మహత్య అని వైసీపీ నేతలు ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. ఆయన హత్య కేసులో వైసీపీ నేతలకు ఎందుకంత ఉత్సాహం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది వెంకన్న భక్తులు తిరుమల చుట్టూ జరుగుతున్న రాజకీయ కుట్రలను చూసి తీవ్ర మనస్తాపం చెందుతున్నారు.. 29-04-2023న సుమారు 100 కోట్ల విలువైన విదేశీ కరెన్సీ పరకామణి నుంచి దొంగతనం జరిగింది అని మంత్రి పార్థసారథి చెప్పుకొచ్చారు. వందల కోట్ల స్వామివారి సొమ్ము చోరీకి గురైతే గత ప్రభుత్వం కేవలం చిన్న చిన్న సెక్షన్లతో కేసు నమోదు చేసి దర్యాప్తును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కీలక నిందితుడు రవికుమార్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి ఇంటరాగేషన్ చేయకుండా, రాచ మర్యాదలతో నోటీసు ఇచ్చి, కాఫీ-టిఫిన్ పెట్టి సాగనంపారు.. కేసు నమోదైన ఒక నెలలోనే ఎలాంటి దర్యాప్తు లేకుండా పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని ఆరోపించారు.

## సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి,నవంబర్17 సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

### సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు

. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.

24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజి (తరువాయి)




ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు

ఈ దృష్ట్యా ఎన్నికలను డిసెంబరు లోపే నిర్వహించాలన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన సమావేశం 5 గంటలకు పైగా సుదీర్ఘంగా కొనసాగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అంతకుముందు మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై హైకోర్టు నుంచి వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక తీర్పు నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుందన్నారు. 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి 2026 మార్చి 31తో ముగియనుందని, ఆలోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామాలకు రావాల్సిన నిధులు దాదాపు రూ.3 వేల కోట్లు రాకుండా పోతాయని అన్నారు. అందుకే ఈ డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించిందన్నారు. ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు, అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎన్నికలకు వెళ్లాల్సి ఉందన్నారు. రిజర్వేషన్లు కల్పించవచ్చంటూ సిఫారసు చేసిందని, దాని ఆధారంగానే ఎన్నికల ప్రక్రియ కూడా మొదలైందని తెలిపారు.

## సైబర్ నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు

తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి. లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగి పోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఎ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడు తున్నారు. అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు.

## హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి



విజయవాడ,నవంబర్ 17 జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సోమవారం విజయ వాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ని వికసిత్ భారత్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ.87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

సోల్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవగాహన కలిగిన అనుభవం ఉన్న వాళ్లని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపిక చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ అనంతరం చిరంజీవి మాట్లాడారు. అంతకుముందు సౌదీ ప్రమాదంలో మృతులకు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఈ పైరసీ నుంచి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూనే ఉన్నాం. ఇండస్ట్రీ మీద పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్షల మంది ఆధారపడి ఉన్నారు. లైట్‌బాయ్ దగ్గర నుంచి పెద్దపెద్ద డైరెక్టర్ల వరకూ ఇండస్ట్రీపై ఆధారపడి ఉన్నారు. ఇంతమంది కష్టాన్ని ఒకడు దౌర్జన్యంగా దోచుకోవడం.. తిరిగి పోలీసులకే సవాలు విసరడాన్ని తట్టుకోలేకపోయాం. ఇలాంటి సమయంలో గత సీపీ సీవీ ఆనంద్ అనంతరం సజ్జనార్ చాలా కృషి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజలు కూడా సినిమా తమదిగా భావించాలి, పైరసీ చూడొద్దు. ఈ ఏడాది కూడా చాలా సినిమాలు పైరసీ చేశారు. దీనివల్ల ఎంతో నష్టం జరిగింది. త్వరలో రాజమౌళి గొప్ప సినిమా తీయనున్నారు. అప్పుడు మన ఖ్యాతి ఖండాంతరాలు విస్తరిస్తుంది. ఆ సమయంలోను పైరసీ పెనుసవాలుగా ఉంటుంది. ఇండస్ట్రీ బాధను అర్థం చేసుకున్నందుకు పోలీసులను అభినందిస్తున్నట్లు చిరంజీవి అన్నారు. పోలీసులకు ధన్యవాదాలు. ఇది సినిమాలో సూపర్ హిట్ సన్నివేశంలా ఉంది. విలన్ ఛాలెంజ్ చేస్తే రెండు నెలల తర్వాత హీరో అతడిని కటకటాల వెనక వేసినట్లు ఉంది. భస్మాసురుడి హస్తంలా తన తలమీద తనే చేయిపెట్టుకున్నాడు. పోలీసులతో ఆటలొద్దు. ఈ సందర్భంగా ఒక్కటే చెప్పాలనుకుంటున్నా.. ఏదీ ఉచితంగా రాదు. ఒకవేళ అలా వస్తే దాని వెనక పెద్ద ప్రమాదం పొంచి ఉంటుంది. అది చావు వరకూ తీసుకెళ్తుంది. 'సినిమాలేగా ఏముంది ఫ్రీగా చూస్తున్నాం' అని అందరూ అనుకుంటున్నారు. పైరసీ చేసే వాళ్లేం సంఘసేవ చేయడం లేదు. పెద్దపెద్ద సర్వర్లు ఉపయోగించి పైరసీ చేస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? మేము వాళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు.. మా సినిమాలను పైరసీ చేసి సంపాదిస్తున్నారు. అంటే మీరు ఇస్తున్నారు. మీ వ్యక్తిగత డేటాను అమ్మడం వల్ల ఇస్తున్నారు. ఈ పర్సనల్ డేటా అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. మీ పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ ఉంటే చాలు మీరు సైబర్ బారిన పడతారు. ఈ డేటాను క్రిమినల్స్‌కు అమ్ముతున్నారు. మీరు నంబరే కదా అని ఎంటర్ చేస్తున్నారు. దాని మూలంగా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి.

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

### విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్,నవంబర్ 17 వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ - ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగా ÷నైల్ మెరిట్



లిస్ట్(ఉద్యోగానికి ఎంపికైన వారి జాబితా)ను విడుదల చేసింది. కొత్తగా ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**ఐనవోలు జాతర పై సమీక్ష సమావేశం నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**







వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు : ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర – 2026 కు భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి వారి జాతరకు సంబందించి హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు పలు శాఖల ఉన్నతాధికారులతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు మల్లిఖార్జున స్వామి వారి జాతరను జిల్లా ఉన్నతాధికారులు, ఎండోమెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా పనిచేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సంతృప్తి కలిగేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని సూచించారు.ముఖ్యంగా మంచి నీరు వసతి, మరుగు దొడ్లు, పారిశ్యుద్య%శీ%, క్యూ లైన్ల క్రమబద్దీకరించి అందులో వేచి ఉన్న భక్తులకు మంచి నీటి వసతి, మహిళా భక్తుల సౌకర్యార్థం జల్లు స్నానాలు, దుస్తులు మార్చుకొనే రూంలు, ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్, విద్యుత్, హెల్త్, రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఆర్.అండ్.బి, పిఆర్, ఆర్టీసీ, ఎక్సైజ్, ఫైర్, ఐబీ తదితర శాఖల అధికారులు ఎండోమెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని జాతరను విజయవంతం చేసే దిశగా ప్రణాళికా తయారు చేసుకొని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే సంక్రాంతి రోజు జరిగే పెద్ద రథం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు తలెత్తకుండా కంట్రోల్ చేయాలని. మహా శివరాత్రి రోజు పెద్ద పట్నం వేసినప్పుడు తొక్కిసలాటలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. జాతరలో విక్రయించే పూజా సామగ్రి, కొబ్బరి కాయల ధరలు సాధారణ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా జాతరకు ఎక్కువ అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి దానికి తగినట్టుగా జాతర వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచన లు సలహాలు చేశారు.ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, ధర్మకర్తలు, పలు శాఖల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్.సీ.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి, నవంబర్ 17, తరంగాలు ప్రతినిధినిరుద్యోగ మహిళల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యమని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అండ్ టాస్క్.సీ.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.సోమవారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగావకాశాల కల్పించినట్లు తెలిపారు.ఇటీ వల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా మరో 71మ ంది మహిళలు ఉద్యోగంలో చేరారని, ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళకు తన అభినందలు తెలియజేశారు. మహిళలు ఉద్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుం దన్నారు.ఆత్మవిశ్వాసం పెరిగి, కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్రపోషి ంచగలుగుతున్నారు.సమాజంలో మరింత గౌరవం, గుర్తింపులభిస్తోంది,ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే,ఆమె ఒక్కరే కాదు,ఒక కుటుంబం మొత్తానికి గొప్పఆర్థిక భరోసానిస్తున్నట్టు అని తెలుపుతూ ఇటీవల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి మరియు ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఉద్యోగాలలో చేరారని తెలిపారు.ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని,ఇంతమంది మహిళలు ఉద్యో గాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని,ఇలాంటి కార్యక్ర మాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగి స్తామని,మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటు న్నామని తెలియజేశారు.ఈకార్య క్రమంలో ఐక్యతఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటుఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహర్దశ

**సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్, పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బిటి రోడ్డు, సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసినఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు**





వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహర్ధశ అని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు అన్నారు.సోమవారం ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్ గ్రామాల్లో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్, పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు మరియు అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూప్రతీ గ్రామీణ ప్రాంత అభివృద్ధే నిజమైన ప్రజా సేవ అని, రహదారులు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఎత్తుకు చేరతాయన్నారు. ఐనవోలు మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత అని అన్నారు. ప్రజలు నమ్మి ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, సమయానికి, నాణ్యంగా అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి నేను కట్టుబడి ఉన్నానన్నారు. ఈ పనులు పూర్తయ్యాక గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుంది అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీల లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి కోసం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లో స్థల సేకరణ జరుగుతుంది దీనితో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, హన్మకొండ జేబీఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కుస చిరంజీవి, రాయపురం సాంబయ్య, కట్కూరి స్వామి, బోల్లెపల్లి మధు గౌడ్, చందర్ రెడ్డి, యాకుబ్ పాషా గ్రామ పార్టీల అధ్యక్షులు బరిగేల భాస్కర్, గిరిక రాజిరెడ్డి, ఇల్లెందుల సారయ్య,మహిళా అధ్యక్షురాలు ఇల్లెందుల ఎలీషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడటం అందరి బాద్యత

**పిల్లలకు అందమైన బాల్యాన్ని బహుమతిగా ఇవ్వాలి – డాక్టర్ అనితా రెడ్డి**



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు : బాలల హక్కుల ను కాపాడటం అందరి బాద్యత అని,పిల్లలకు అందమై న బాల్యాన్ని బహుమతిగా ఇవ్వా లనిడాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాల యం పాలకమం డలి సభ్యులు, మాజీ సీడబ్ల్యుసి చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ హెూమ్ (బాలురుల పరిశీలన గృహం) లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మెదట జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పిల్లలకు నోట్ బుక్స్,స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడటంఅందరి బాద్యత, పిల్లలకు అందమైన బాల్యాన్ని బహుమతిగా అందించాలని అన్నారు, వివిధ కారణాల చేత ఇక్కడ ఉన్న పిల్లలకు మంచి నడవడిక నేర్పడం మన బాధ్యత అని, వీరి మార్పుకు మనం ఎంతో ఓర్పు తో ప్రేమ తో వ్యవహరించాలని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని, వారి హక్కులను కాపాడటం అందరి బాద్యత అని అన్నారు. పిల్లలకు నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సౌకర్యాలు అందించాలని, బద్రతతో కూడిన బాల్యం ఇవ్వాలని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడటం లో తను కృషి చేస్తా అని తెలిపారు.సమిష్టిగా పిల్లల హక్కులను కాపాడటం,చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లా గా మార్చడానికి సమిష్టి కృషి చేయాలని తెలిపారు.పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే జేజే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. మనం అందమైన బాల్యాన్ని పిల్లలకు బహుమతిగా అందించినప్పుడే నిజమైన బాలల దినోత్సవం అన్నారు. బద్రతతో ఎదిగేందుకు అందరం బాసటగా నిలుస్తామని, పిల్లల హక్కులను కాపాడుతాం అని, ఏ పిల్లలు బడి బయట ఉండకుండా చూస్తామని, బాల్యవినాహలు, చైల్డ్ లేబర్ వ్యవస్థను రూపుమాపుతామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో జువెనైల్ హెూమ్ సూపరింటెండెంట్ రమణ మూర్తి, వినయ్,సిబ్బంది పాల్గొన్నారు

# వృద్ధుల సేవ దైవసేవతో సమానం

**పంతులుపల్లిలో వయోవృద్ధులకు ఘన సన్మానం**



నల్లబెల్లి,నవంబర్ 17, తరంగాలు : నల్లబెల్లి మం డలం నాగరాజుపల్లి అంగ న్వాడి కేంద్రంలో అంతర్జాతీ య వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వృద్ధులను ఘనంగా సన్మాని ంచారు. అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మతో పాటు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్కలను ప్రత్యేకంగా సత్కరించారు.వక్తలు మాట్లాడుతూ వృద్ధుల సేవ దైవసేవతో సమానమని, కుటుంబ సభ్యులు వారి ఆరోగ్య పరిస్థితిని తరచూ పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి స్వయంగా ఖర్చు చేసి వృద్ధులకు చీరలు, పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంవి పల్లి మాజీ సర్పంచ్ ఆసం చంద్రమౌళి, నాగరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఏపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్ధన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ





వరంగల్ ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు: వరంగల్ జిల్లా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా మేయర్ గుండు సుధారాణి గ తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకట రమణ తో పాటు పలువురు పద్మశాలి సోదరులను, బంధువులను దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు , సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం , కుసుమ సతీష్,ఆడెపు రవీందర్ గారు, గోరంటుల రాజు, వడ్నాల నరేందర్ ,శమంతుల శ్రీనివాస్, ఈగ మల్లేశం , వంగరి సూర్యనారాయణ, డి.ఎస్ మూర్తి , చిప్ప వెంకటేశ్వర్లు ,గుండు కామేశ్వర్ , భైరి శ్యామ్ సుందర్ , నందల చందర్ బాబు,బాసాని శ్రీనివాస్, తల్లా సమ్మయ్య, తుమ్మ రమేష్ , భైరి మురళి కృష్ణ,కుచన క్రాంతి కుమార్, బత్తుల కుమార స్వామి, ఆడెపు వెంకటేష్,మహాదేవ్, రాజేందర్ , నిరంజన్, క్యాతం సంగీత్,పద్మశాలి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్యగౌడ్

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శ,ఆర్థిక సహాయం









కల్వకుర్తి, నవంబర్ 17 తరంగాలు ప్రతినిధి: మాడుగుల మండలం కలకొండ గ్రామంలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారి ఇంటికి జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్యగౌడ్ వెళ్లి బాధితులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి, ఆర్థిక సాయం అందజేశారు.డోకి చంద్రయ్య హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్యగౌడ్ బాధితుడిని పరామర్శించి, జనని ఫౌండేషన్ ద్వారా 1000రూపాయలు, బ్రెడ్ ప్యాకెట్, గోధుమపిండి ప్యాకెట్ అందజేశారు. అదేవిధంగా నక్కరికంటి లక్ష్మయ్య,డోకి బక్కయ్య, కావలి దుర్గయ్య, అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న విషయం తెలుసుకున్న జనని ఫౌండేషన్ చైర్మన్, కలకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతపల్లి వెంకటయ్య గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ వంతు సహాయంగా బ్రెడ్ ప్యాకెట్ గోధుమపిండి ప్యాకెట్ తో పాటు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.కలకొండ గ్రామంలో ఎంతోమంది రాజకీయ నాయకులు ఉన్న పట్టించుకోలేదని, ప్రభుత్వం నుండి పెన్షన్ రావడం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పెన్షన్ త్వరగా వచ్చే విధంగా చూస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ ప్రజలు బచ్చుమోని మల్లేష్ యాదవ్, చింతపల్లి మల్లేష్ గౌడ్, నరసింహ గౌడ్, తాండ మల్లేష్, నాగిళ్ళ మాసయ్య, గోరంట్ల పెద్ద పర్వతాలు, డొంకి సాయిలు, నాయిని నగేష్, గోరంట్ల వెంకటేష్,నక్కరికంటి యాదయ్య, మేక ల వెంకటయ్య,రామస్వామి, సముద్రాలు దుర్గయ్య, రెడ్డిమోని వెంకటయ్య,డొంకి కృష్ణ,డొంకి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల పరామర్శ




నర్సంపేట నవంబర్ 17 తరంగాలు : ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త దేశబోయిన ప్రశాంత్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు సోమవారం మాజీ డిసిఎంఎస్ చైర్మన్ గూగులోతు రామస్వామి నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముచ్చ యాదగిరి రావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసాయం ఉపేందర్ రెడ్డి సీనియర్ నాయకులు జనక వెంకటయ్య కర్ర రమేష్ రమేష్ ఇరుగు దేవేందర్ జెట్టి వెంకన్న మాజీ వార్డు సభ్యులు ముద్దాంగుల సంపత్ గోవిందు రాంబాబు యూత్ అధ్యక్షుడు నోముల నరేష్ స్థానిక నాయకులు నీలారపు రమేష్ బసనబోయిన యాకయ్య లాలు నాగరాజు ఊడుగుల రాజు యాదవ్ లంకాల పెల్లి కుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్.17, తరంగాలు:కేసముద్రం మండలంలో మహమూద్ పట్నం గ్రామానికి చెందిన నాగేల్లి రాజు తండ్రి జానీ, వయసు 28 సంవత్సరాలు, కులం మాల, వృత్తి కూలీ, అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు భరించలేక మనస్థాపం చెంది సోమవారం తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని తల్లి యేసుమని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న పెద్ది స్వప్న



నర్సంపేట నవంబర్ 17 తరంగాలు : చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జక్క కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా వరంగల్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సోమవారం కొమురయ్య మృతదేహానంపై పూలమాలవేసి నివాళు లు అర్పించారు అనంతరం వారి కుమారుడు మాజీ ఎంపీపీ జక్కా అశోక్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం జరిగిన అంతిమయాత్రలో పెద్ది స్వప్న పాల్గొన్నారు అంతిమయాత్రలో పెద్ది స్వప్నతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు బాల్న వెంకన్న జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్ జున్నుతుల రామ్ రెడ్డి నెక్కొండ మండల నాయకులు కొమ్ము రమేష్ దుగ్గొండి మాజీ ఎంపీపీ కోమల భద్రయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ కొండవీటి ప్రదీప్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ మండల కార్యదర్శి సాదు నర్సింగరావు మాజీ సర్పంచ్ కొండే మల్లయ్య సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ మాజీ ఉపసర్పంచ్ కందికొండ విజయ్ బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ నాయకులు సదిరం వినయ్ మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ పార్టీ బాధ్యులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద వితరణ ప్రారంభోత్సవం..

### ఈనెల 17 నుండి డిసెంబర్ 27 వరకు మండల కాల పూజలు..

### డిసెంబర్ 7న నగర సంకీర్తన ,పంబఆరాట్టు





కేసముద్రం,మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 17, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డులో గల శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో సోమవారం మండల కాల ఉత్సవాల పూజా కార్యక్రమాలు లో భాగంగా సోమవారం ఉదయం ఏడు గంటలకు కొడియట్టం తో (ధ్వజారోహణం) ప్రారంభమైనవి. అదేవిధంగా మధ్యాహ్నం మండల కాల అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా ప్రారంభమైంది.ఈ కార్యక్రమాలు వచ్చే నెల 27 వరకు కొనసాగుతాయి.దీనిలో భాగంగా డిసెంబర్ 7న నగర సంకీర్తన, పంబ ఆరాట్టు మహా అన్నదాన కార్యక్రమం అదే రోజు సాయంత్రం ఏడు గంటలకు మహా పడిపూజ కార్యక్రమంనిర్వహించబడుతుంది.డిసెంబర్ 24న ప్రత్యేక నైవేద్యశుద్ధి భింబశుద్ధి ఆలయ శుద్ధి జరుగుతుంది .డిసెంబర్ 25న ఉదయం 7 గంటలకు మహా మృత్యుంజయ హెూమం, మహా సుదర్శన హెూమం మహా కుబేర హెూమం ,జరుగుతాయి.డిసెంబర్ 26 మహా గణపతి హెూమం ,అష్ట కలశపూజ, వాస్తుబలి ,వాస్తు పూజ సాయంత్రంలలితా సహస్రనామ పారాయణము డిసెంబర్ 27న ఉదయం ఎనిమిది గంటలకు సహస్ర కలశాభిషేకం సాయంత్రం ఏడు గంటల 30 నిమిషాలకు మహా పడిపూజ హకార్యక్రమం అనంతరం అగ్ని గుండాల కార్యక్రమం ,మండల పూజ ఉత్సవాల ముగింపుఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ జి. వివేక్ కేసముద్రం టౌన్ సిఐ సత్యనారాయణ ఎస్ఐ నరేష్ అల్లం నాగేశ్వరరావు, మర్రి నారాయణరావు,రావుల మురళి , గుగులోత్ వీరు నాయక్ ఆలయ కమిటీ బాధ్యులు వోలం చంద్రశేఖర్ పోలేపల్లి యాకుబ్ రెడ్డి బోగోజునాగేశ్వర చారి గురు స్వాములు తరాల సంపత్ వేముల వెంకటేశ్వర రెడ్డి రుద్ర శ్రీకాంత్ మాసాడి శీనుఅనుమాండ్ల వేణుగోపాల్ రెడ్డి కదిర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీ ఘటనపై జై శంకర్ దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ,నవంబర్17 సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులకు జరిగిన ప్రమాదంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు జై శంకర్. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని జై శంకర్ ప్రార్థించారు.

## రామతీర్థంలో తొలి ఇందిరమ్మ గృహప్రవేశం

### పేదల సొంతిల్లు కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి, నవంబర్ 17: తరంగాలు దశాబ్దకాలంగా ఎదురు చూసిన సొంతింటి కల నెరవేరుతోంది. నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామానికి చెందిన సట్ల ఐలమ్మకు నిర్మితమైన ఇందిరమ్మ ఇల్లు సిద్ధమై, మండల కేంద్రంలో తొలి గృహ ప్రవేశం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతిల్లు కల నిజమవుతోంది. నియోజకవర్గానికి 3,750 ఇళు మంజూరయ్యాయి. ప్రతీ అర్హుడికి గూడు అందించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.లబ్ధిదారులు భావోద్వేగంగా మాట్లాడుతూ, అడుగంగానే గూడు ఇచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యేకు ఋణపడి ఉంటాం అన్నారు.

కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు మాలోతు రమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్ గౌడ్, వైనాల అశోక్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ ఆర్సీ, నవంబర్ 17,తరంగాలు,,:ప్రజావాణి ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సోమ వారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ఈ సోమవారం మొత్తం 129 ఫిర్యాదులు రాగా,73 పిర్యాదులు జిల్లా అధికారులకు,56 రెవిన్యూ శాఖకు వచ్చాయి ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వర్షం కారణంగా గ్రామాలలో నీరు నిలువ లేకుండా చూడాలని, డెంగ్యూ లాంటి వ్యాధులు రాకుండా, దోమలు వ్యాప్తి చెందకుండా పూర్తిగా శానిటేషన్ చేయాలని. చెప్పారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్



పర్వతగిరి, నవంబర్ 17,తరంగాలు : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త ముదురుకోళ్ల ప్రసాద్ తండ్రి ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ కుటుంబాన్ని పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని, ప్రజా ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు బాధిత కుటుంబానికి వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురుకుల్లా రమేష్, యువజన కాంగ్రెస్ నరెడ్ల సంతోష్ అరుణ,ధిష రిపోర్టర్ ముదురుకొల్ల నాగరాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు జిల్లా కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు భాస్కర్, వడ్లకొండ రమేష్, చేరాలు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి అఫ్జల్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మైఖెల్ వాన్ నోటి దురుసు



భారత్ అంటే ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖెల్ వాన్ మరోసారి తన నోటికి పని చెప్పాడు. సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన పరాజయంపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అనుకూలంగా ఉండే పిచ్‌లను తయారు చేసుకొని ప్రత్యర్థులను ఓడించాలని భావిస్తే ఇలాంటి పరాజయాలే ఎదురువుతాయని శాపనార్థాలు పెట్టాడు. టీమిండియాకు తగిన శాస్తి జరిగిందని ట్వీట్ చేశాడు.'

ఇలాంటి చెత్త పిచ్‌ను తయారు చేసినందుకు వరల్డ్ ఛాంపియన్స్ చేతిలో మీరు ఓడిపోవాల్సిందే.'అని మైఖేల్ వాన్ ట్వీట్ చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. పూర్తిగా స్పిన్‌కు అనుకూ లంగా ఉండే వికెట్‌ను తయారు చేయించుకున్న టీమిండి యా నలుగురి స్పిన్నర్లతో బరిలోకి దిగిన సౌతాఫ్రికాను ఓడించాలనుకుంది. అందుకు తగ్గట్లుగానే తొలి ఇన్నింగ్స్‌లో 30 పరుగుల స్వల్ప ఆధిక్యాన్ని అందుకొని తొలి రెండు రోజుల ఆటలో పూర్తి ఆధిపత్యం చెలాయించింది.మ్యాచ్ ప్రారంభానికి నాలుగు రోజుల ముందు నుంచి పిచ్‌పై వాటరింగ్ చేయకపోవడంతో బ్యాటింగ్‌కు ప్రతికూలంగా మారింది. పిచ్‌పై పగుళ్లు ఏర్పడి తొలి రోజు నుంచే బంతి టర్న్ అవ్వడంతో పాటు అనూహ్యంగా బౌన్స్ అయ్యింది. దాంతో పరుగులు రాబట్టేందుకు బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అయితే తమ గోతిలో తామే పడ్డట్లు టీమిండియా ఈ స్పిన్ ఉచ్చును తమ మెడకే బిగించుకొని మూల్యం చెల్లించుకుంది. నాలుగో ఇన్నింగ్స్ సమయంలో పిచ్ మరింత ప్రమాదకరంగా మారడంతో భారత బ్యాటర్లు 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చేధించలేకపోయారు.

మరోవైపు ఈ పిచ్‌పై వచ్చిన విమర్శలను గంభీర్ తప్పుబట్టాడు. ఈ పిచ్ మరీ అంత ప్రమాదకరంగా లేదని, ఓపికగా బ్యాటింగ్ చేస్తే పరుగులు రాబట్టవచ్చని చెప్పాడు. ఈ పరాజయంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా నాలుగో స్థానానికి పడిపోయింది.

గతంలో స్పిన్ బౌలింగ్ ఆడలేకనే న్యూజిలాండ్ చేతిలో 3-0తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరోసారి స్పిన్ ఉచ్చులోనే పడి మూల్యం చెల్లించుకుంది. భారత క్రికెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తొలిసారి క్లీన్ స్వీప్ అయ్యింది.

## స్పిన్నర్ అమిత్ శుక్లా విధ్వంసం



రంజీ ట్రోఫీలో హర్యానా జట్టు అమిత్ శుక్లా అనే డేంజరస్ ప్లేయర్‌ను ఎదుర్కోలేక చతికిల పడింది. అవును, ఈ ఎడమచేతి వాటం బౌలర్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో మొత్తం హర్యానా జట్టు 111 పరుగులకే ఆలౌట్ అయింది. అమిత్ శుక్లా మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 27 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఆటగాడు తన ఐదు వికెట్లను కేవలం ఐదు ఓవర్లలోనే పడగొట్టాడు. ఈ ఐదు ఓవర్లలో అతను ఒక్క పరుగు కూడా ఇవ్వకపోవడం గమనార్హం. అమిత్ శుక్లా ఈ డేంజరస్ బౌలింగ్ కారణంగా, సర్వీసెస్ హర్యానాపై 94 పరుగుల ఆధిక్యాన్ని పొందింది. జట్టు కేవలం 205 పరుగులకే పరిమితమైంది.అమిత్ శుక్లా రెండో బంతి నుంచే హర్యానాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. మొదట ఓపెనర్ యువరాజ్ సింగ్‌ను 1 పరుగుకే అవుట్ చేశాడు. ఆ తర్వాత మయాంక్ శాండిల్య, యశ్వర్ధన్ దలాల్, ధీరు సింగ్, నిఖిల్ కశ్యప్‌లను అవుట్ చేశాడు. అమిత్ శుక్లా తన మొదటి 5 మెయిడెన్ ఓవర్లు వేసి ఐదు వికెట్లు తీసుకున్నాడు.



## మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలి

సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక సలహా ఇచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ మహమ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. స్పిన్ పిచ్‌లను పక్కనపెట్టి సమతూకమైన వికెట్లపై ఆడాలని తెలిపాడు. స్పిన్నర్లతో కలిసి షమీ జట్టుకు విజయాలు అందిస్తాడని చెప్పాడు.రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌కు పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌ను గంభీర్ తయారు చేయించగా భారత బ్యాటర్లు తడబడ్డారు. గింగిరాలు తిరిగిన బంతిని ఆడలేక ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నారు.తాజాగా ఈ పరాజయం స్పందించిన గంగూలీ.. టీమిండియా తమ ప్రణాళికలను మార్చుకోవాలని సూచించాడు. 'గౌతమ్ గంభీర్ అంటే నాకు చాలా ఇష్టం. 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2007 టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా అతను ఇంకొన్నాళ్లు కొనసాగుతాడు. అయితే గంభీర్ టెస్ట్ మ్యాచ్‌ల కోసం మంచి పిచ్‌లు ఎంచుకోవాలి. టెస్ట్ జట్టులోకి మహమ్మద్ షమీని తీసుకోవాలి. భారత పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలపై గంభీర్ నమ్మకం ఉంచాలి. స్పిన్నర్లు, పేసర్లు కలిసి మ్యాచ్‌లు గెలిపిస్తారు. సమతూకమైన వికెట్లపై ఆడాలి. గంభీర్ ఈ విధంగా ఆలోచిస్తాడని ఆశిస్తున్నా. భారత బ్యాటర్లు 350-400 పరుగులు చేయకపోతే మ్యాచ్‌లు గెలవలేరు.

# ఆర్ఆర్ హెడ్ కోచ్‌గా సంగక్కర



ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలన్నీ పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నాయి. మెగా ఆక్షన్‌కు ముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను సెట్ చేసుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలో, ఒక టాప్ ఫ్రాంచైజీ పెద్ద సంచలనమే సృష్టించింది. గత సీజన్ (2025)లో ఇండియన్ లెజెండ్‌ను ఎంతో ఆర్భాటంగా హెడ్ కోచ్‌గా తెచ్చుకున్న ఆ టీమ్, ఇప్పుడు ఈ సీజన్‌కు అతన్ని పక్కనపెట్టింది. ఆ ప్లేస్‌లోకి, తమ పాత కోచ్‌నే మళ్లీ వెనక్కి రప్పించింది. రాజస్థాన్ రాయల్స్ (%==%) ఫ్రాంచైజీ సోమవారం పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు తమ హెడ్ కోచ్‌గా శ్రీలంక లెజెండ్ కుమార సంగక్కర తిరిగి వస్తున్నట్లు ప్రకటించింది. 2025 సీజన్‌లో రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా వ్యవహరించగా, ఇప్పుడు ఒక్క సీజన్ తర్వాతే అతన్ని తప్పించి, మళ్లీ పాత కోచ్‌కే బాధ్యతలు అప్పగించారు. సంగక్కర 2021 నుంచి 2024 వరకు హెడ్ కోచ్‌గా పనిచేశాడు. అతని కోచింగ్‌లోనే రాజస్థాన్ 2022లో ఫైనల్ చేరింది, 2024లో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మళ్లీ అదే ఫామ్ రిపీట్ చేయాలని టీమ్ భావిస్తోంది.సంగక్కర కేవలం హెడ్ కోచ్‌గానే కాదు, తన పాత రోల్ అయిన 'డైరెక్టర్ ఆఫ్ క్రికెట్'గా కూడా కొనసాగుతాడు. ఈ డ్యూయల్ రోల్‌పై ఫ్రాంచైజీ ఓనర్ మనోజ్ బదాలే క్లారిటీ ఇచ్చారు. "ప్రస్తుత స్టేజ్‌లో జట్టుకు ఏం కావాలో చూశాం. సంగక్కర నాయకత్వం, జట్టుతో అతనికి ఉన్న బాండింగ్, రాయల్స్ కల్చర్ గురించి అతనికున్న లోతైన అవగాహన ఇవన్నీ జట్టుకు సరైన స్థిరత్వాన్ని ఇస్తాయని నమ్మాం," అని అన్నారు. ఒక లీడర్‌గా సంగక్కరపై తమకు పూర్తి నమ్మకం ఉందని, అతని ప్రశాంతత, తెలివితేటలు జట్టును నెక్స్ట్ ఫేజ్‌కు తీసుకెళ్తాయని బదాలే తెలిపారు.హెడ్ కోచ్ మార్పుతో పాటు, మిగిలిన కోచింగ్ స్టాఫ్‌లో కూడా రాజస్థాన్ రాయల్స్ కీలక మార్పులు చేసింది. విక్రమ్ రాథోడ్‌కు ప్రమోషన్ ఇస్తూ 'లీడ్ అసిస్టెంట్ కోచ్'గా నియమించింది. అయితే, న్యూజిలాండ్ మాజీ పేసర్ షేన్ బాండ్ మాత్రం బౌలింగ్ కోచ్‌గా యథాతథంగా కొనసాగుతాడు. వీరితో పాటు, ట్రెవర్ పెన్నీ అసిస్టెంట్ కోచ్‌గా, సిద్ లహిరి పెర్ఫార్మెన్స్ కోచ్‌గా తిరిగి జట్టులోకి వచ్చారు. మొత్తం మీద, ద్రవిడ్‌ను పక్కనపెట్టి, సంగక్కర లీడర్‌షిప్‌లో 2026 సీజన్‌కు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగాలని రాజస్థాన్ రాయల్స్ గట్టిగా ఫిక్స్ అయినట్లు కనిపిస్తోంది.ఈ కోచింగ్ మార్పు ఇప్పుడు ప్లేయర్లపై పెద్ద ఇంపాక్ట్ చూపించనుంది. రాహుల్ ద్రవిడ్ వచ్చి ఒక్క సీజన్ మాత్రమే అవ్వడంతో, అతను సెట్ చేసుకున్న ప్లాన్స్ అన్నీ పక్కకు వెళ్లినట్లే. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితమే జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ టీమ్‌ను వీడిన టైమ్‌లో, ఇప్పుడు కోచ్‌ను కూడా మార్చడం గమనార్హం. జట్టుకు ఒక 'స్ట్రాంగ్' లీడర్‌షిప్ అవసరం. ఇక ఇప్పుడు సంగక్కర రీ ఎంట్రీ కీలకం కానుంది. అతను డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా, హెడ్ కోచ్‌గా రెండు బాధ్యతల్లో ఉండటంతో జట్టు మళ్లీ కొత్తగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. మొదటి ట్రోఫీని అందుకున్న రాజస్థాన్ ఇప్పటివరకు మళ్లీ ఫైనల్?లో గెలవలేదు. మరి ఈసారి ఎలాంటి పర్ఫామెన్స్ చూపిస్తారో చూడాలి.

## గువాహటి టెస్ట్‌కు టీమిండియా కసరత్తు

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సౌతాఫ్రికా చేతిలో తొలి టెస్ట్ మ్యాచ్ ఓడిపోయిన భారత క్రికెట్ జట్టు, ఇప్పుడు రెండో టెస్ట్ కోసం తీసుకుంటున్న నిర్ణయం నిజంగా ఆశ్చర్యకరం. ఈ నిర్ణయం వల్ల గువాహటిలో జరగబోయే చివరి టెస్ట్‌లో కూడా టీమిండియా ఓడిపోయే ప్రమాదం ఉందని క్రికెట్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదికల ప్రకారం భారత జట్టు సాధారణంగా మ్యాచ్ ముగిసిన వెంటనే తదుపరి వేదికకు వెళ్తుంది. కానీ ఈసారి కోల్‌కతాలో ఓడిపోయిన తర్వాత కూడా టీమిండియా అక్కడే ఉండిపోయింది. మంగళవారం రోజు ఈడెన్ గార్డెన్స్‌లోనే ప్రాక్టీస్ చేయాలని జట్టు నిర్ణయించుకుంది. జట్టు కోల్‌కతాలో ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే, గువాహటిలో కూడా కోల్‌కతా పిచ్‌లాంటిదే తయారు చేయాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తున్నట్లు అనుమానాలు వస్తున్నాయి.

# హార్దిక్ రీ-ఎంట్రీ ఇవ్వనున్నడా?




భారత్ వర్సెస్ సౌతాఫ్రికా మధ్య వన్డే సిరీస్ మొదలవ్వడానికి ఇంకో రెండు వారాల కన్నా తక్కువ సమయమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ త్వరలోనే వన్డే, టీ20 జట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సిరీస్ ద్వారా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత సొంత గడ్డపై వన్డేలు ఆడబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఆస్ట్రేలియా టూర్‌లో గాయపడిన శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చు. ఆయన స్థానంలో ఎవరు వస్తారు, అలాగే స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి వస్తారా అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.చాలా రోజుల తర్వాత హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్ వంటి కీలక ఆటగాళ్లు జట్టులోకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. గాయం కారణంగా ఆస్ట్రేలియా పర్యటనకు దూరమైన హార్దిక్ పాండ్యా ఇప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాబట్టి సౌతాఫ్రికా సిరీస్‌లో వన్డే, టీ20 ఫార్మాట్‌లలో ఆయన తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లాండ్ టూర్‌లో గాయపడి, టెస్ట్ క్రికెట్‌లోకి రీ-ఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. వన్డే జట్టులో కూడా చోటు దక్కించుకోవచ్చు. భారత వన్డే జట్టులో ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రారంభిస్తారు. గిల్ సౌతాఫ్రికా టెస్టుకు గాయపడ్డా, వన్డే సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఆడతారు. నాలుగో స్థానంలో ఆడే శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా దూరమ వ్వడంతో ఆయన స్థానంలో ఎవరు వస్తారనేది ఆసక్తికరం. నాలుగో స్థానానికి వికెట్ కీపర్ రిషబ్ పంత్ మంచి ఎంపికగా మారే అవకాశం ఉంది.జస్ప్రీత్ బుమ్రా సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌లో ఆడుతున్నందున, ఆయన వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకుని టీ20 సిరీస్‌లో తిరిగి వచ్చే అవకాశం ఉంది. భారత్, సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లోని మొదటి వన్డే నవంబర్ 30న మధ్యాహ్నం 1:30 గంటలకు రాంచీలో జరగనుంది. ఆ తర్వాత రెండో వన్డే మ్యాచ్ డిసెంబర్ 3న అదే సమయానికి అంటే మధ్యాహ్నం 1:30 గంటలకు రాయ్‌పూర్ వేదికగా జరుగుతుంది. ఇక సిరీస్‌లో చివరిదైన మూడో వన్డే డిసెంబర్ 6న మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నంలో జరగనుంది. మూడు మ్యాచ్‌లూ మధ్యాహ్నం 1:30 గంటలకే మొదలవుతాయి.

సంపాదకీయం

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీలను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది.

బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# నేడు ఏనుమాముల మార్కెట్ కు బి ఆర్ ఎస్ నాయకులు



నర్సంపేట నవంబర్ 17 తరంగాలు: నేడు ఎనుమాముల మార్కెట్ కు మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు మరియు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో మార్కెట్ లోని పత్తి యార్డును సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులు సమస్యలను తెలుసుకోనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధ విధానాల వలన పత్తి రైతులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని యూరియా కొరతతో పత్తి దిగుబడి తగ్గడంతో పాటు ఇటీవల వచ్చిన మెంత తుఫాన్ తో పత్తి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని వారికి వచ్చిన కొద్దిపాటి పత్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో మార్కెట్లో అమ్ముకోలేని దయనీయమైన దుస్థితి నెలకొందన్నారు సిసిఐ లోపా భూయిష్టమైన విధానాల వలన జెన్యూన్ మిల్లులో సమ్మె చేస్తున్నారని దీనితో రైతులు పత్తిని అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పత్తి కొనుగోలులో తేమశాతం పెరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు కావున రైతుల పక్షాన పోరాడేందుకు మంగళవారం ఉదయం 9 గంటలకు మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో పెనుమాముల పత్తి మార్కెట్ యార్డ్ ని సందర్శించి సీసీఐ పత్తి కొనుగోలు ప్రక్రియను పరిశీలించి అనంతరం రైతులతో వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ జిల్లా మరియు మండల నాయకులు రైతులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సిల్వర్ మెడల్స్ సాధించిన ఉప్పరపల్లి క్రీడాకారులు

### రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ఉప్పరపల్లి క్రీడాకారుల ప్రతిభ



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు : రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిఉప్పరపల్లి క్రీడాకారులు సిల్వర్ మెడల్స్ సాధించారు. రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో 14, 15,16 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ సీనియర్ పోటీలలో వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణులు సూరా అను కావ్యాంజలి, దాడి వైష్ణవి, తుమ్మ చందన,కీర్తి హారికలు ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా జట్టు తరపున పాల్గొని మంచి క్రీడా ప్రతిభను ప్రదర్శించి వరంగల్ జట్టు ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్స్ సాధించారని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి వాలీబాల్ కోచ్ జలగం రఘువీర్,ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లెపల్లి వీరస్వామి తెలిపారు. తమ క్రీడా ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ జట్టును ముందంజలో ఉంచిన క్రీడాకారిణులను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాస వేణు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించారు.

# రేపు కామ్రేడ్ సీపీ రెడ్డి 41వ వర్ధంతి సభ



నల్గొండ ఆర్సీ, నవంబర్ 17,తరం గాలు: భారత విప్లవోద్యమ నిర్మాత, ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రే డ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సంద ర్భంగా ఆయన రాసిన ముఖ్యమైన రచనలను పుస్తకం రూపంలో ముద్రిం చడం జరిగిందని సీపీఐ యం-యల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్య ంలో నవంబర్ 19న పుస్తక ఆవిష్కరణ సభను హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరువందల మందితో సభ, వేయి మంది తో ప్రదర్శన ఉంటుందని, ఈసభ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అభిమానులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బీరెడ్డి పిలుపునిచ్చారు. తిప్పర్తి మండల పరిధిలోని ఎర్రగడ్డ గూడెం గ్రామంలో సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా బీరెడ్డి సత్తిరెడ్డి మాట్లాడుతూ భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం, అణగారిన వర్గాల కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమంలో అడుగుపెట్టి ఉన్నత చదువును, ఉన్నత కుటుంబాన్ని, ఉన్నత పదవులను వదిలిపెట్టి ఈ విప్లవోద్యమంలో పనిచేశాడని అన్నారు. ఎక్కడో కర్నూల్ లో జన్మించి పద్దెనిమిది రాష్ట్రాలలో విప్లవోద్యమాన్ని విస్తరింప చేశాడని కొనియాడారు. వేలాదిమంది పేదలకు భూమిని పంచిపెట్టాడని, తను నిర్మించిన ప్రతిఘటన పోరాట లైను ముందుకు తీసుకెళ్లాడని అన్నారు. 1952 లో నందికొట్కూర్ శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసి గెలిచి పార్టీ పిలుపుమేరకు రాజీనామా చేసి ప్రతిఘటన ఉద్యమంలో ప్రయాణం కొనసాగించాడని అన్నారు. తను ఏజెన్సీ జీవితంలో తుపాకీ చేత పట్టుకొని పేద ప్రజలకు అండగా నిలబడుతూ ఎన్నో రచనలు ఉపన్యాసాలు చేశాడని, నవంబర్ 19న ఆయన 41 వర్ధంతి సందర్భంగా ఆయన ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ చేసిన రచనలు ముఖ్యమైనవి పుస్తక రూపంలో తీసుకురావాలని న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ భావించిందని, అందులో భాగంగానే ఈ పుస్తకావిష్కరణ సభ హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య వ్యక్తులుగా కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు వీకే పటోలే, వేములపల్లి వెంకటరామయ్య, సాదినేని వెంకటేశ్వరరావు, పి ప్రసాద్, జేవి చలపతిరావు, బి ప్రదీప్, చిట్టి పాటి వెంకటేశ్వర్లు, ఆవునూరి మధు, టి శ్రీనివాస్, టి సుధాకర్, సంధ్య, గోవర్ధన్, ఝాన్సీలు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఏనుగు సత్తిరెడ్డి, కన్నికంటి జానయ్య, యాళ్ల%శీ%ల సత్తిరెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, ఏమిరెడ్డి యాదగిరి రెడ్డి, మాంద్ర బ్రమ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి






హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 17,తరంగాలు : పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధి బృందం శనివారం హనుమకొండ జిల్లా ఆబ్కారి, ప్రొహిబిషన్ శాఖ జిల్లా సూపరింటెండెంట్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసి గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు. గత రెండు సంవత్సరాలుగా గీతా కార్మికులకు రావలసిన ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని తక్షణం చెల్లించాలని, తాటి చెట్లు ఎక్కే ప్రతి గీతా కార్మికుడికి సభ్యత్వాలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికుల భద్రత కోసం అవసరమైన సేఫ్టీ మోకులు అందించాలని వారు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా తాటి చెట్లు, ఈత చెట్లను అక్రమంగా నరికేవారిపై కఠిన చర్యలు తీసుకొని, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. గౌడ సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనివ్వాలని కూడా మెమోరాండంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపీ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా నాయకులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్, మార్కా రవీందర్ గౌడ్, శీలం కర్ణాకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, చిర్రా వెంకటస్వామి గౌడ్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, నాలం సంపత్ గౌడ్, ఆరెల్లి రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసుల కృషి అభినందనీయం

## సజ్జన్నార్‌ను కలిసి అభనిందంచిన నాగార్జున

హైదరాబాద్,నవంబర్17: పైరసీని అరికట్టేందుకు తెలం గాణ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రమ ఖ సినీనటుడు నాగార్జున అన్నా రు. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో సినీ ప్రముఖుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డిజిటల్ అరెస్ట్ గురించి నాగా ర్జున మాట్లా డుతూ తమ కుటుంబంలోనూ ఒకరిని సుమారు రెండు రోజులుపాటు నిర్బంధించారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చేలోపు వారు తప్పించు కున్నారన్నారు. తెలంగాణ పోలీసులకు అభినందనలు. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన తర్వాత చెన్నై నుంచి నా స్నేహితుడు ఫోన్ చేసి ఇక్కడ మేం చేయలేనిది అక్కడ మీరు చేశారన్నాడు. కేవలం రూ.20కోట్ల కోసం నిందితులు ఇదంతా చేయడం లేదు. పైరసీ వెనుక అంతర్జాతీయ ముఠా ఉంది. 50లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా వారికి చేరింది. ఇది బిగ్ ట్రాప్. ఉచితంగా సినిమాలు చూపించాలనేది వారి ఉద్దేశం కాదు. దీనిలో రూ.వేల కోట్లు దోచేసే పెద్ద ప్లాన్ ఉంటుంది. సినిమాలు ఫ్రీగా చూస్తున్నామని అనుకోవద్దు.. దాని వెనుక ఉన్న పెద్ద మోసాన్ని గమనించాలని నాగార్జున అన్నారు. తెలంగాణ పోలీసులు సినీ పరిశ్రమకు చెందిన వారి పరిస్థితి మరికొంత మెరుగుపడేలా చేశారని నిర్మాత సురేశ్‌బాబు అన్నారు. పైరసీ సినిమాలు చూడొద్దని.. ఏదీ ఉచితంగా రాదని చెప్పారు.




# స్థిరంగా కొనసాగుతున్న బంగారం ధరలు..

## ఈ రోజు ఎలా ఉన్నాయంటే..



పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో గరిష్టానికి చేరిన బంగారం ధర కాస్త నెమ్మదించింది. ఈ నేపథ్యంలో ఈ రోజు (నవంబర్ 17న) ఉదయం 6.30 గంటల సమయానికి పలు నగరాల్లో బంగారం ధర ఎలా ఉందో తెలుసుకుందాం..గత వారం రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధర నెమ్మదిగా కిందకు దిగి వస్తోంది. పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో గరిష్టానికి చేరిన బంగారం ధర కాస్త నెమ్మదించింది (%+శీశ్రీస జూతీఅఎవం%). ఈ నేపథ్యంలో ఈ రోజు (నవంబర్ 17న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 070కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 14, 640కి చేరింది

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 220కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 790కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 25, 070కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 14, 640కి చేరింది (%+శీశ్రీస జూతీఅఎవ అఅ ఎఎఎవతీఘఝఎ%). వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం %దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 1, 25, 070, రూ. 1, 14, 640

విజయవాడలో రూ. 1, 25, 070, రూ. 1, 14, 640

ఢిల్లీలో రూ. 1, 25, 220, రూ. 1, 14, 790

ముంబైలో రూ. 1, 25, 070, రూ. 1, 14, 640

వడోదరలో రూ. 1, 25, 120, రూ. 1, 14, 690

కోల్‌కతాలో రూ. 1, 25, 070, రూ. 1, 14, 640

చెన్నైలో రూ. 1, 25, 070, రూ. 1, 14, 640





## అమెరికా నుంచి ఎల్‌పీజీ దిగుమతి..

దేశంలో ఇంధన భద్రతను బలోపేతం దిశగా కేంద్రం ముందడుగు వేసింది. ఇందుకోసం అమెరికా నుంచి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్( దిగుమతి చేసుకోవడానికి గానూ.. భారత్ మొదటి నిర్మాణాత్మక, దీర్ఘకాలిక ఒప్పందంపై సంతకం చేసింది. ఈ చరిత్రాత్మక ఒప్పందం గురించి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఈ ఒప్పందంలో భాగంగా 2026 ఏడాదికి యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచి 2.2 మిలియన్ టన్నుల(%మీూా%) ఎల్‌పీజీని దిగుమతి చేసుకోనున్నట్టు మంత్రి తెలిపారు. ఇది దేశంలోని వార్షిక దిగుమతుల్లో సుమారు 10 శాతానికి సమానం. దీనివల్ల దేశ ప్రజలకు అందుబాటు ధరకే ఎల్‌పీజీ అందించేందుకు మార్గం సుగమం కానుందని ఆయన అన్నారు. కార్పొరేషన్ లిమిటెడ్ హిందుస్థాన్ పెట్రోలియం . అమెరికా ఉత్పత్తిదారులతో చర్చలు జరిపినట్టు పురీ వెల్లడించారు.



## లాభాలతో మొదలైన సూచీలు..

అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు కూడా సూచీలకు మద్దతుగా నిలవడంతో సూచీలు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. దాదాపు అన్ని రంగాలు లాభాలను ఆర్జిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి.ఈ వారం వెల్లడికానున్న అమెరికా ఎకానమిక్ డేటాపై మదుపర్లు దృష్టి సారించారు. ఆ డేటా ఆధారంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్‌లో వడ్డీ రేట్ల విషయంలో నిర్ణయం తీసుకోనుంది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు కూడా సూచీలకు మద్దతుగా నిలవడంతో సూచీలు ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. దాదాపు అన్ని రంగాలు లాభాలను ఆర్జిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు **(84, 562)**తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు **150** పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ అదే ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఉదయం **9:45** గంటల సమయంలో సెన్సెక్స్ **254** పాయింట్ల లాభంతో **84, 817** వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది.



## మీకు యాక్టివేటెడ్ చార్ కోల్ అంటే ఏమిటో తెలుసా..?

పూర్వం ప్రజలు బొగ్గులతో దంతాలను తోముకునే వారన్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా బొగ్గును పాత్రలను శుభ్రం చేసేందుకు కూడా ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు బొగ్గు దాదాపుగా లభించట్లేదు. అందరూ వంట గ్యాస్‌ను వాడుతున్నారు. కనుక బొగ్గు రావడం లేదు. కానీ ప్రస్తుతం మార్కెట్‌లో మనకు యాక్టివేటెడ్ చార్ కోల్ అని లభిస్తుంది. దీన్ని కొందరు వినే ఉంటారు. దీన్ని ఎక్కువగా మెడిసిన్లను, సౌందర్య సాధన ఉత్పత్తులను తయారు చేసేందుకు ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం కొన్ని కంపెనీలు తమ టూత్ పేస్ట్‌లలోనూ చార్ కోల్‌ను అందిస్తున్నాయి. అయితే వాస్తవానికి చార్ కోల్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మనకు మార్కెట్‌లో పొడి, ట్యాబ్లెట్ల రూపంలో లభిస్తుంది. దీన్ని బాహ్యంగా ఉపయోగించవచ్చు. లేదా అంతర్గతంగా కూడా తీసుకోవచ్చు. యాక్టివేటెడ్ చార్ కోల్‌తో మనకు అనేక లాభాలు కలుగుతాయి. దీంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.

### జీర్ణ సమస్యలకు..

యాక్టివేటెడ్ చార్ కోల్ అంటే కర్రలను కాల్చడం వల్ల ఏర్పడే బొగ్గు. కానీ దీన్ని మనకు నేరుగా విక్రయించరు. చార్ కోల్‌ను తయారు చేసిన తరువాత శుభ్రం చేసి మనకు ప్యాక్‌లలో అందిస్తారు. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను చార్ కోల్ అని సింపుల్‌గా కూడా పిలుస్తారు. కొందరు దీన్ని కొబ్బరి టెంకలు లేదా పొట్టును కాల్చి దాంతో వచ్చే బొగ్గు ద్వారా తయారు చేస్తారు.

## రాత్రి పూట తినాల్సిన పండ్లు ఇవే..

రాత్రి పూట తినాల్సిన పండ్లు ఇవే.. వీటిని తింటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి..!

ఎప్పటికప్పుడు సీజన్లలో లభించే పండ్లతోపాటు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉండే పండ్లను తరచూ తినడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే పండ్లను రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తుంటారు. పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లను మనం పండ్ల ద్వారా పొందవచ్చు. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కొందరు పండ్లను కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే తింటారు. కానీ పండ్లను రోజూ తినాల్సిందేనని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే పగటి పూట పండ్లను తినడం వీలు కావడం లేదన్న వారు రాత్రి పూట వాటిని తినవచ్చు. కానీ రాత్రి పూట ఏ పండ్లను పడితే వాటిని తినకూడదు. రాత్రి పూట



తినదగిన పండ్లు కొన్నే ఉన్నాయి. వాటిని ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.

### కివి పండ్లు..

రాత్రి పూట తినదగిన పండ్లలో కివిలు ప్రథమ స్థానంలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల మన శరీరంలో సెరటోనిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది నిద్రను ప్రేరేపించే హార్మోన్. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అలాగే ఈ పండ్లను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు పెద్ద మొత్తంలో లభిస్తాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. కివి పండ్లను రాత్రి పూట తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

### చెర్రీలు, అరటి పండ్లు..

ఇక రాత్రి పూట తినాల్సిన పండ్లలో చెర్రీలు కూడా ఒకటి. ఈ పండ్లను తినడం వల్ల మన శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి అవుతుంది. ఇది కూడా నిద్రను ప్రేరేపిస్తుంది. ఒత్తిడి, ఆందోళన నిద్రలేమి సమస్యలు ఉన్నవారు రాత్రి పూట ఈ పండ్లను తింటుంటే ఉపయోగం ఉంటుంది. చెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

## ఆకుపచ్చ రంగులో ఉండే ఈ ఆహారాలను రోజూ తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఆకుకూరలు, కూరగాయలతోపాటు పలు ఇతర ఆహారాలు కూడా ఆకుపచ్చ రంగులో ఉంటాయన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాలను పోషకాలకు గనిగా చెబుతుంటారు. ఈ ఆహారాల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక రకాల విటమిన్లు, మినరల్స్, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో క్లోరోఫిల్ అనే వర్ణ ద్రవ్యం కూడా ఎక్కువగానే ఉంటుంది. అందుకనే అవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అయితే ఆకుపచ్చ రంగులో ఉండే ఆహా రాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇవి మన శరీరానికి పోషణను, శక్తిని అంది స్తాయి. జీవక్రియలు సక్రమంగా నిర్వహిం చబడేలా చూస్తాయి. మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి.

### ఎముకల దృఢత్వానికి..

ఆకుపచ్చ రంగులో ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. ఇందులో ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ ఎ, ఐరన్, లుటీన్ అధికంగా ఉంటాయి. పాలకూరను తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుం టాయి. పాలకూరలో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకలకు మేలు చేస్తాయి. ఇందులో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా చూస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. అలాగే ఆకుపచ్చని ఆహారాల్లో బ్రోకలీ కూడా ఒకటి. ఇది చూసేందుకు అచ్చం కాలిఫ్లవర్ లా ఉంటుంది. కానీ అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్లు సి, కెలతోపాటు ఫైబర్, సల్ఫోరాఫేన్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు.

## మైగ్రేన్ అంటే ఏమిటి..? ఇది ఎందుకు వస్తుంది..?

ఏమేం ఆహారాలను తీసుకోవాలి..?

%వీఅస్త్రతీఘఅవ% ఎ తలనొప్పి అనేది సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం కారణంగానే చాలా మంది తలనొప్పి బారిన పడుతుంటారు. అయితే కొన్ని సార్లు తలనొప్పి ఒక పట్టాన తగ్గదు. రోజుల తరబడి అలాగే ఉంటుంది. పైగా తలను ఎవరో బలమైన వస్తువుతో కొడుతున్నట్లు అనిపిస్తుంది. తల చుట్టూ విపరీతమైన నొప్పిగా ఉంటుంది. ఇది కొన్ని రోజులు లేదా వారాల తరబడి అలాగే ఉంటుంది. దీన్నే మైగ్రేన్ అంటారు. తలనొప్పికి, మైగ్రేన్‌కు దగ్గరి పోలిక ఉన్నా వాస్తవానికి ఇవి రెండూ భిన్న రకాల అనారోగ్య సమస్యలు. తలనొప్పి వచ్చేందుకు, మైగ్రేన్ వచ్చేందుకు భిన్న రకాల కారణాలు ఉంటాయి. మైగ్రేన్‌ను నాడీ సంబంధ సమస్యగా చెప్పవచ్చు. కనుక మైగ్రేన్‌లో భాగంగా వచ్చే తలనొప్పి మరీ తీవ్రంగా ఉంటుంది. కొన్ని సార్లు ఈ నొప్పిని అసలు భరించలేకపోతారు.

### ఎందుకు వస్తుంది..?

మెదడుకు అనుసంధానం అయి ఉండే నాడులు లేదా రక్త నాళాలు వాపులకు గురైనప్పుడు నొప్పి వస్తుంది. దీన్నే మైగ్రేన్ గా చెబుతారు. కొందరికి రోజుల తరబడి సాధారణ తలనొప్పి ఉండి అది మైగ్రేన్ గా మారేందుకు కూడా అవకాశాలు ఉంటాయి. దీర్ఘకాలంగా ఒత్తిడి ఉంటే అది మైగ్రేన్ గా మారుతుంది. నిద్ర సరిగ్గా లేకపోవడం, నిద్రపోవడంలో మార్పులు చోటు చేసుకోవడం, వాసనలను ముక్కు సరిగ్గా పసిగట్టలేకపోవడం, వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల కూడా మైగ్రేన్ వస్తుంది. అయితే స్త్రీలకు ఇది రుతు సమయంలో వచ్చే అవకాశాలు ఉంటాయి. లేదా వారిలో హార్మోన్లలో మరీ తీవ్రమైన హెచ్చు తగ్గులు ఉన్నా



కూడా మైగ్రేన్ సమస్య వస్తుంది. ఇది వచ్చిన వారు డాక్టర్ల సలహా మేరకు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. వారు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాలి. అలాగే పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా మైగ్రేన్ నుంచి బయట పడవచ్చు. తలనొప్పి తగ్గుతుంది.



# తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసరఇనీనిని।ఇబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రమేశ్ బాబు తనయుడు

ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అజయ్ భూపతి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, సినిమా నుంచి మరో ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. కొద్ది రోజులుగా ఆమె నటిస్తుందంటూ ప్రచారం జరుగుతుండగా, సోమవారం విడుదలైన పోస్టర్‌తో దీనికి అధికారిక క్లారిటీ వచ్చింది. 'ఒః4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. బాలీవుడ్‌లో రషా అరంగేట్రం చేసియగా, అప్పుడు 'ఆజాద్' సినిమాలో ఒకే ఒక్క స్పెషల్ సాంగ్‌తోనే ఆమె ఓవర్‌నైట్ స్టార్ అయింది. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్‌మెంట్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. జయకృష్ణ ఘట్టమనేనిని న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. తిరుపతి ? చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ కూడా ఈ విషయాన్నే స్పష్టం చేసింది. ఈ చిత్రం తెలుగు సినిమాల్లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేసేలా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. 'రాజకుమారుడు'తో మహేష్ బాబును హీరోగా పరిచయం చేసిన అశ్వినీదత్, ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరోను కూడా పరిచయం చేయడం విశేషం. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# డిసెబర్ 25న దండోరా

విలక్షణ నటులు శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'దండోరా' . రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఉదయం ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే ఫక్తు తెలంగాణ మాండలికంలో వ్యంగ్యంగా తెరకెక్కించిన చిత్రంగా తెలుస్తోండగా, ముఖ్యంగా నాలుగు పుస్తకాలు చదివి లోకమంతా తెలిసినోడి లెక్క మాట్లాడకు... నీకు తెలియని లోకం ఇంకోటి ఉంది అంటూ సాగే డైలాగులు, సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మీరూ ఓ లుక్కేయండి. గతంలో నేషనల్ అవార్డ్ దక్కించుకున్న చిత్రం 'కలర్ ఫోటో', ఆపై నవ్వులు పూయించిన 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ 'దండోరా' చిత్రాన్ని నిర్మించారు. మురళీ కాంత్ దర్శకత్వం వహించాడు. మార్క్ కె. రాబిన్ సంగీతం అందించాడు.





# గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం

గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం

ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.

# వచ్చే ఏడాది పెళ్ళి పీటలు ఎక్కబోతున్నా

తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.

'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్.



'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.